ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి

భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మే 22 : అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించిన మహనీయుడు భాగ్యరెడ్డివర్మ అని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ భాగ్య రెడ్డి వర్మ జయంతి సందర్భంగా బుధవారం అధికారికంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దళిత బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి పునాదులు వేశారని అన్నారు. సమాజ నిర్మాణానికి అవిరళ కృషిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రజిత, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ దయానంద్, గిరిజనాభివృద్ధి అధికారి అంబాజీ, సీపీవో రాజారామ్ పాల్గొన్నారు.

పద్మాజివాడిని సందర్శించిన సెంట్రల్ సెక్రటరీ బృందం

పద్మాజీవాడలో అంగన్‌వాడీ సెంటర్ ను సందర్శించిన సెంట్రల్ టీం బృందం

రామారెడ్డి, మే 22: సదాశివనగర్ మండ లంలోని పద్మాజివా డిని సెంట్రల్ సెక్రటరీ బృందం బుధవారం సందర్శించింది. గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంతోపాటు గ్రామ పంచాయతీ, పాఠశాలలను పరిశీ లించి.. వివరాలు సేక రించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు. అనం తరం మండలంలోని గాయత్రీ షుగర్ ఫ్యాక్టరీ, మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. సెంట్రల్ సెక్రటరీ బృందంతోపాటు ఎంపీడీవో సంతో ష్‌కుమార్, ఎంపీవో సురేందర్, ఏపీవో మధు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

బిచ్కుంద, మే 22: బస్సు ఎక్కుతున్న మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకున్నది. బీర్కూర్ గ్రామానికి చెందిన శకుంతల బిచ్కుంద బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్నది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గుండ్లను చోరీ చేశాడు. గమనించిన ఆమె వెంట ఉన్న బంధువులకు తెలిపింది. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మోహన్‌రెడ్డి తన సిబ్బందితో బస్టాం డ్‌కు చేరుకొని బస్సులోని ప్రయాణికులను తనిఖీ చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. గత నెలలో కూడా ఇలాంటి ఘటన జరిగిందని, అయినా పోలీసులు నిఘా ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి

దోమకొండలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి

దోమకొండ/భిక్కనూరు, మే 23 : దోమకొండతోపాటు సంగమేశ్వర్, ముత్యంపేట్ గ్రామాల్లో ధాన్యం కొను గోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘం గోదామును ఖాళీ చేయించి సమీపంలోని రైస్ మిల్లులకు కేటాయించి ధాన్యాన్ని నిల్వ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగ వంతం చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ముత్యంపేట్, చింతమాన్‌పల్లిలోని సహకార సంఘం గోదాముల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని సహకార సంఘం అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా ఇన్‌చార్జి మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్ కిష్టాయ్య, అధికారులు, సొసైటీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులను సందర్శించిన అదనపు కలెక్టర్

భిక్కనూరులోని సప్తగిరి, సిద్ధరామేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ బుధవారం సందర్శిం చారు. ధాన్యాన్ని అన్‌లోడ్ చేస్తామని మిల్లర్లు హామీ ఇవ్వడంతో కొనుగోలు కేంద్రాల నుంచి పది లారీల్లో ధాన్యాన్ని తరలించాలన్నారు. సిద్ధరామేశ్వర రైస్‌మి ల్లులో భారీగా ధాన్యం బస్తాలు ఉన్నందునా వెంటనే అన్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో 266 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను పూర్తి చేశా మని అదనపు కలెక్టర్ తెలిపారు. 48 వేల 503 మంది రైతుల నుంచి రూ.616 కోట్ల విలువైన 2,79,446 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ. 551 కోట్లు జమ చేశామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికా ర్జున్ బాబు, జిల్లా ఇన్‌చార్జి మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య తదితరులు పాల్గొ న్నారు.

సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

భిక్కనూరు, మే 22 : గ్రామ పంచాయతీ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. భిక్కనూరు మండలు పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి ఎద్దటి లేకుండా చూడాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కూ మార్, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా శతఘటాభిషేకం

మాచారెడ్డి, మే 22 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి శతఘటాభిషేకం (వంద కలశాలతో) పూజలు నిర్వహించారు. అనంతరం గర్భగుడిలోని మూలవిరాట్‌కు పాలాభిషేకం చేశారు. గురువారం స్వామి వారి కల్యాణ మహో త్సవం, సాయం త్రం రథోత్సవం, అన్నదాన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్‌రావు తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్ రావు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

బాన్సువాడ, మే 22 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ గంగాధర్ సూచించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన బుధవారం పర్యటించారు. వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్యం పనులను స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, కౌన్సిలర్లు లింగమేశ్వర్, ఆమేర్, నర్సుగొండ తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

భిక్కనూరు, మే 22 : భిక్కనూరు – తలమడ్ల రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు. ఆ వ్యక్తి రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవ శాత్తు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తెలిపారు. మృతుడికి సుమారు 35 నుంచి 40 ఏండ్ల వయసు ఉంటుందని, తెల్ల చొక్క, నల్ల ప్యాంటు ధరించాడన్నారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేవని ఎస్సై తెలిపారు.

నస్రుల్లాబాద్‌లో వైద్య శిబిరం

నస్రుల్లాబాద్, మే 22 : మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం కామారెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని తొమ్మిది మందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు శశికుమార్, విక్రం ఈసీజీ టెక్నీషియన్ ప్రీతి, నస్రుల్లాబాద్ ఎంఎల్‌హెచ్‌పీ జావీద్, ఏఎన్‌ఎం వెంకట లక్ష్మి, ఆశలు కవిత పాల్గొన్నారు.

బుడ్మిలో భవానీమాత జాతర

బాన్సువాడ రూరల్, మే 22 : బాన్సువాడ మండలంలోని బుడ్మి గ్రామంలో భవానీమాత జాతర రెండో రోజు కొనసాగింది. బుధ వారం ఉదయం 4 గంటలకు రథాన్ని గ్రామం లో ఊరేగించారు. జాతర సందర్భంగా గ్రామంలో వివిధ రకాల దుకాణాలు వెళి శాయి. గురువారం కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామపె ద్దలు తెలిపారు.

29న జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్స్

కామారెడ్డి, మే 22 : జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ సెలక్షన్ ఉన్నాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి సీనియర్ పురుషు లు, స్త్రీలు, యూత్ (అండర్–18 బాలురు, బాలికలు), కిడ్స్ (అండర్–8, 10, 12), అండర్–14, 16, 20 ఏండ్ల బాలబాలిక లకు వివిధ అంశాల్లో (50, 80, 100, 400, 800 మీటర్స్, డిస్కస్ అండ్ జావ లిన్) సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు బర్త్, ఎస్ఎస్‌సీ జిరాక్స్‌తో ఈ నెల 29వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో హాజరకావాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, మే 22 : జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశా లలో 2024–25 విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసు కోవాలి కళాశాల ప్రిన్సిపల్ ప్రణీత బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో 5 నుం చి 8వ తరగతి వరకు కొన్ని మైనార్టీ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్ మొద టి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లో అడ్మిషన్ల కోసం నేరుగా సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరా లకు 7995057920 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలి

ఎస్పీ సింధుశర్మ

మాట్లాడుతున్న ఎస్పీ సింధుశర్మ

సమావేశంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

కామారెడ్డి, మే 22 : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజ లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎస్పీ సింధు శర్మ అన్నారు. నెలవారి సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి, క్రికెట్ బెట్టింగులు, జూదం, మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారని అన్నారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని చెప్పారు. మద్యం తాగి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో ఉత్తమ ప్రదర్శన కన బరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని గుర్తించి అవా ర్డులు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ కాజల్ సింగ్, డీఎస్పీలు నాగేశ్వర్‌రావు, సత్యనారాయణ, ఎస్పీ ఇన్ స్పెక్టరు తిరుపయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు మురళి, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

బీబీపేట్, మే 23 : మండల కేంద్రంతోపాటు మల్కాపూర్, మాందాపూర్, జనగామ, యాడారం, కోనాపూర్, తుజాల్ పూర్, ఇస్సానగర్ తదితర గ్రామాల్లో జోరుగా ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందు కలుగకుండా వసతులు కల్పిస్తున్నారు. కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఫీల్డ్ అసి స్టెంట్లు సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసి స్టెంట్లు, కూలీలు తదితరలు పాల్గొన్నారు.

డేంజర్.. ఈ స్పీడ్ బ్రేకర్

బిచ్కుంద, మే 22: ప్రమాదాలను నివారించడానికి ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ కాస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలోని కందర్‌పల్లి శివారులో రహదారిపై నిర్మించిన స్పీడ్ బ్రేకర్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. 161 జాతీయ రహదారి సమయంలో రోడ్డు కాంట్రాక్ట్ సంస్థ కందర్‌పల్లి పక్కన స్టోన్ క్రషర్, డాంబర్ ప్లాంట్ ఏర్పాటు చేసింది. వాహనాలు తిరుగుతున్న సమయంలో ప్రమాదాలు జరగకుండా వారి గేటు ఎదుట స్పీడ్ బ్రేకర్ ఏర్పాటుచేశారు. పనులు పూర్తయిన వెంటనే దానిని తొలగించకపోవడంతో వాహనదారులకు గాయాలవుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్‌ను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

అడ్డొస్తున్నాయని.. అడ్డంగా నరికివేశారు..!

'హరితం'పై గొడ్డలి వేటు

గాంధారి ఏఎంసీ ఆవరణలో నరికివేసిన చెట్లు

గాంధారి, మే 22: హరితహారం కార్యక్ర మంలో భాగంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నాటిన మొక్కలు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. గత సీఎం కేసీ ఆర్ పాలనలో రోడ్లకు ఇరువైపులా, ప్రభు త్వ ఖాళీ స్థలాల్లో నాటిన హరితహారం మొ క్కలు నేడు ఏపుగా పెరిగి చల్లని నీడతోపా టు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ప్రస్తుతం ఆ చెట్లు విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తునా యని నరికివేస్తున్నారు. మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవర ణలో ఐదారేండ్ల క్రితం నాటిన మొక్కలు నేడు వృక్షాలుగా మారాయి. ఆ చెట్లను విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్నాయని ఆ శాఖ అధికారులు నరికివేశారు. మండలంలోని గుడిమెట్, మాధవపల్లి, గాంధారి, తిమ్మాపూర్, రాంపూర్ గడ్డ, పొతంగల్ కలాన్, చందానా యక్ తండా, మేడిపల్లి, సర్వాపూర్, మొండిసడాక్ గ్రామం వరకు కామారెడ్డి – బాన్సువాడ ప్రధాన రహదారికి ఇరువైపులా మూడు వరు సల్లో నాటిన మొక్కలు సైతం ఏపుగా పెరిగిన అనంతరం ప్రస్తుతం నరి కివేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను నరికి వేయ డంతో ప్రకృతి ప్రేమికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. హరితహారంలో నాటిన మొక్కలను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేడు ఎల్లారెడ్డిలో నేత్ర వైద్య శిబిరం

ఎల్లారెడ్డి రూరల్, మే 22: ఎల్లారెడ్డి ప్రభు త్వ వైద్యశాలలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు దవా ఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమో హన్ గురువారం ఒక ప్రటకనలో తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బాన్సువాడ లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్లారెడ్డి తోపాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఎల్వోసీ అందజేత

ఎల్లారెడ్డి, మే 22: మండలంలోని అన్నాసా గర్ గ్రామానికి చెందిన చరణ్‌తేజ్ అనారో గ్యంతో బాధపడుతున్నాడు. అతడికి శస్త్ర చికిత్స నిర్వహించాలని వైద్యులు సూచిం చారు. దీంతో స్థానిక నాయకులు ఈ విష యాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు దృష్టి కి తీసుకెళ్లారు. ఆయన స్పందించి రూ.రెం డున్నర లక్షల ఎల్వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుం బీకులు కృతజ్ఞతలు తెలిపారు.

కారు, బస్సు ఢీ

ప్రమాదంలో ధ్వంసమైన కారు

ఎల్లారెడ్డి, మే 22: లింగంపేట మండలం లోని మెంగారం అటవీ ప్రాంతంలో కారు, ఆర్టీసీ బస్సు బుధవారం ఢీకొన్నాయి. ఈ ప్ర మాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ఎల్లా రెడ్డి నుంచి కామారెడ్డి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నాయి. దీంతో రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. వాహనాల్లోని ప్రయాణికు లకు ఎవరికీ గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. లింగంపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గోలిలింగాలలో బోనాల పండుగ

నాగిరెడ్డిపేట, మే 22: మండలంలోని గోలిలింగాల గ్రామంలో బుధవారం బోనాల పండుగను నిర్వహిం చారు. అందంగా అలంకరించిన బోనాలను గ్రామం లోని చావిడి నుంచి డప్పు చప్పుళ్ల మధ్య శివాలయం వరకు తీసుకెళ్లారు. దారి పొడవునా పోతరాజుల విన్యాసాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయానికి చేరుకొని బోనాలు, నైవేద్యం సమర్పించారు. గ్రామ స్తులు తమ బంధువులను ఆహ్వానించారు. ఉత్స వాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఆలయానికి బోనాలను తీసుకెళ్తున్న గోలిలింగాల గ్రామస్తులు

పెద్ద సారు హెచ్చరించినా.. మారని తీరు

ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు నీడ, నీరు కరువు

ట్రాక్టర్ ట్రాలీ, ముళ్ల చెట్టు నీడలో కూర్చున్న కూలీలు

నాగిరెడ్డిపేట, మే 22: డీఆర్డీవో చెప్పినా.. స్థానిక అధికారు లు, సిబ్బందిలో మాత్రం మార్పు రావడం లేదు. అధికారి మాటలను పెడ చెవిన పెడుతున్నారు. మండలంలో డీఆ ర్డీవో చందర్‌నాయక్ మంగళవారం సందర్శించారు. ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. అయి నా అధికారి మాటలను ఈజీఎస్ సిబ్బంది పట్టించుకోవడం లేదు. గోపాల్‌పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు టెంట్లను ఏర్పాటు చేయలేదు. నీటి వసతిని కల్పించలేదు. దీంతో వారు ట్రాక్టర్ ట్రాలీ(టే టర్) కింద నీడకు తలదాచుకున్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి

కార్మికుల హాజరును పరిశీలిస్తున్న చైర్మన్

ఎల్లారెడ్డి, మే 22: వీధులను ప్రతి రోజూ శుభ్రం చేయాలని, పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచాలని ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్ కుడు ముల సత్యనారాయణ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. బల్దియా కార్యాలయం వద్దకు బుధ వారం ఉదయం చేరుకొని కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. పరి సరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.

డెంగీ మృతిపై అధికారుల విచారణ

ఎల్లారెడ్డి, మే 22: ఎల్లారెడ్డికి చెందిన మణిదీప్ డెంగీ వ్యాధితో మర ణించిన విషయం తెలిసిందే. కాగా అతడి మృతిపై వైద్యశాఖ అధికా రులు బుధవారం వివరాలు సేకరించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శోభారాణి, మత్తమాల పీహెచ్‌సీ వైద్యుడు శరత్‌కుమార్, పలువురు వైద్య సిబ్బంది పట్టణంలోని వార్డుల్లో పర్యటించి పరిసరాలను పరి శీలించారు. మృతుడు మణిదీప్ తండ్రి కృష్ణతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. బాధిత ఇంటి పక్కన ఉన్న ఇండ్లలో చిన్నా రులకు ఎలాంటి లక్షణాలు ఉన్నాయని ఆరా తీశారు. కొందరి రక్త నమూనాలను సేకరించారు. గురువారం కూడా సర్వే నిర్వహిస్తామని వైద్య సిబ్బంది తెలిపారు.

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

కొనసాగుతున్న వాలీబాల్ ఉచిత శిక్షణ

శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

గాంధారి, మే 22: తెలంగాణ రాష్ట్ర క్రీ డా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మం డలంలోని రాంపూర్‌గడ్డలో ఏర్పాటు చేసిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతున్నది. ఈనెల ఒకటో తేదీ న ప్రారంభమైన ఈ శిక్షణా శిబిరంలో గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుం చి పలువురు శిక్షణ పొందుతున్నారు. శిబిరానికి హాజరైన క్రీడాకారులకు పీఈటీ లక్ష్మణ్ రాథోడ్ శారీరక వ్యాయామం చేయిం చడంతోపాటు వాలీబాల్‌లో మెలకువలను నేర్పిస్తున్నారు. శిబిరం మే 31వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, BONAGIRI BHAJANNA, H.NO: 5-74 ,UPLOOR,KAMMARPALLY (M) NIZAMABAD(D). CHANGED MY NAME AS BONAGIRI BAJANNA.
NTZ-324686

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K.
Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.